ప్రజా సంక్షేమ సారథి జగనన్న

యలమంచిలి: ప్రజా సంక్షేమ సారథి జగనన్నను ప్రజలంతా ఆశీర్వదించాలని జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ కోరారు. కాజ పడమరలో గడపగడపకు మన ప్రభుత్వం, జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన పలు అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా గత ప్రభుత్వాల పాలనకు, జగనన్న పాలనకు మార్పు గుర్తించాలని కోరారు. జగనన్న పాలనలో పార్టీ, కులం, మతం, వర్గ భేదాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా ఎటువంటి సిఫారసులు, లంచాలతో పని లేకుండా సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. సంక్షేమ పాలన కొనసాగేలా మళ్లీ జగనన్నకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని కోరారు. జిల్లా పరిషత్ నిధులు రూ.35 లక్షలతో శ్మశానవాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన, గడపగడపకు మన ప్రభుత్వ నిధులు రూ.20 లక్షలతో నిర్మించిన పలు సిమెంట్ రోడ్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుబ్బల వేణుగోపాలస్వామి, ఉప సర్పంచ్ నక్కా రామకుమారి, ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనందప్రకాష్, వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ పరిశీలకుడు గుణ్ణంనాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, కాజ సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుబ్బల రామకృష్ణ సర్పంచ్‌లు చిలుకూరి సుబ్బారావు చౌదరి, పాలంకి శ్రీనివాసరావు, కవురు గోపి, అనిశెట్టి మల్లిక, ఎంపీటీసీ సభ్యులు దేగల సూర్యప్రభ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వరసాల చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ బండి ఏసుబాబు వార్డు సభ్యులు గుబ్బల రామకృష్ణ, మామిడిశెట్టి మణి, ముస్కుడి హరి, కడలి రాంపండు, గుత్తుల మోహన్ పాల్గొన్నారు.



కాజ పడమరలో సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

క్లుప్తంగా

పారిశుద్ధ్య పనుల్లో లోపాలుంటే సహించేది లేదు



వార్డుల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నరసాపురం: శానిటేషన్ పనుల్లో లోపాలుంటే సహించేది లేదని మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. శనివారం చైర్‌పర్సన్, కమిషనర్ ఇద్దరూ పట్టణంలోని 2వవార్డులో పర్యటించారు. పారిశుద్ధ్య పనుల తీరును పరిశీలించారు. వీధి దీపాలు, మంచినీటి సరఫరా అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల మెరుగుదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. కౌన్సిలర్ మల్లాడి బుజ్జి, నేతల జయరాజు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతుల ప్రారంభం

పాలకొల్లు సెంట్రల్: పాఠశాల స్థాయి నుంచి ప్రయోగాలపై నైపుణ్యత పెంచుకోవాలని ఎంఎంకేఎస్ మునిసిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అద్దాల సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక ఎంఎంకేఎస్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో విద్యా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి ఉచిత శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో ప్రయోగాలను విద్యార్థులతో చేయించడం అభినందనీయమని సత్యనారాయణ కొనియాడారు. సమాఖ్య కార్యవర్గ సభ్యులు దిరిశాల వెంకటప్రసాద్, ఉపాధ్యాయులు చినిమిల్లి వెంకట్రావు, మేడిశెట్టి గణేష్, సంస్థ కార్యదర్శి పోలిశెట్టి శ్రీశ్రీ, తోలేటి గాంధీ, కొంతేటి ఫణికుమార్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడమే సీఎం జగన్ లక్ష్యం

పెనుగొండ: భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను అన్నివిధాలా ఆదుకోవడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ తెలిపారు. శనివారం కొడమంచిలి పరిసర ప్రాంతాల్లో తడిసిన ధాన్యాన్ని వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. వర్షాలతో తడిచిన దాన్యాన్ని కొనుగోలు చేయాలని సీఎం జగన్ రైస్ మిల్లర్లకు ఆదేశించారన్నారు. కొన్ని మీడియా సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంపైనా, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథ రాజుపైనా లేనిపోని ఆరోపణలు చేయడం వారి చేతగాని తనానికి నిదర్శనమన్నారు.కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణ, రైతు సంఘ అధ్యక్షుడు మన్నే సుబ్బారావు, దేవస్థానం అధ్యక్షుడు బాలనాగు నరేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాక సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు చిలుకూరి నరేంద్ర, పోలిశెట్టి వనమరాజు, లంక ఏసు, రొక్కాల రాజ్‌కుమార్, బొంతా సుబ్బారావు, పెచ్చెట్టి శ్రీను, కుసుమే వెంకటేశ్వరరావు, కొండేటి ఏసుపాదం పాల్గొన్నారు.



కొడమంచిలిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సీతారామ్

లంకలకోడేరులో ముగిసిన రక్షణ సువార్త సభలు

పాలకొల్లు అర్బన్: క్రైస్తవులు దేవుని మార్గంలో నడచుకోవాలని రెవ.లాల్‌బహదూర్ శాస్త్రి (రాజమండ్రి) అన్నారు. పాలకొల్లు మండలం లంకలకోడేరు పెదపేటలో గల రూపాంతర లూథరన్ దేవాలయంలో మూడు రోజులుగా నిర్వహించిన రక్షణ సువార్త సభలు శనివారంతో ముగిసాయి. ఈ సభలో లాల్ బహదూర్ శాస్త్రి పాల్గొని ఆధ్యాత్మిక సందేశమిచ్చారు. లాల్‌బహదూర్ శాస్త్రిని పాస్టర్ రెవ. బీవీ రత్నం, సంఘ పెద్దలు, చర్చి పెద్దలు శాలువాతో సత్కరించారు. రెవ.ప్రేమరాజు (రాజమండ్రి), రెవ. పండు డేవిడ్‌రాజు (అమలాపురం) బైబిల్ వర్తమాన సందేశమిచ్చారు. వైస్ ఎంపీపీ యన్నాబత్తుల నాగేశ్వరరావు, చర్చి కార్యదర్శి కర్రి జోగయ్య, డెలిగేట్ తండా ఇస్సాక్‌రాజు, మాజీ డెలిగేట్ తోకల జనార్దన్, సంఘ సీఆర్ నక్కా ఆనంద భాస్కరరావు, సంఘ కోశాధికారి విప్పర్తి ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు. రక్షణ సువార్త సభలో లంకలకోడేరు, కాపవరం, బల్లిపాడు, బల్లిపాడుగరువు, పాలమూరు, జొన్నలగరువు, శివదేవునిచిక్కాల సంఘాల నుంచి విశ్వాసులు పాల్గొన్నారు.



లంకలకోడేరు పెదపేటలో రెవ.లాల్‌బహదూర్ శాస్త్రిని సత్కరిస్తున్న చర్చి పెద్దలు

ఆఫ్‌లైన్ విధానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ పి. ప్రశాంతి

పాలకొల్లు అర్బన్: రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఏ విధమైన ఆందోళన చెందవద్దని కలెక్టర్ పి ప్రశాంతి హామీ ఇచ్చారు. పాలకొల్లు మండలంలోని దగ్గులూరు యానాదుపుంతలో ఉన్న ధాన్యం రాశులను శనివారం కలెక్టర్ ప్రశాంతి పరిశీలించారు. అకాల వర్షం కారణంగా ధాన్యం తడవకుండా ప్రభుత్వం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ఆఫ్‌లైన్ విధానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం ఎత్తుకోవడానికి సంచుల కొరత లేకుండా టిప్పర్ల ద్వారా ధాన్యం రాశులను మిల్లులకు రవాణా చేయడానికి కలెక్టర్ ప్రశాంతి ఏర్పాట్లు చేశారు. దగ్గులూరు యానాదులపుంతలోని ధాన్యం రాశులను టిప్పర్ల ద్వారా మిల్లులకు రవాణా చేయించారు. లంకలకోడేరులోని శ్రీసాయి పవన్ మోడరన్ రైస్‌మిల్లును కలెక్టర్ ప్రశాంతి ఆకస్మిక తనిఖీ చేశారు. గతంలో దళారులు, మిల్లర్ల ప్రమేయంతో రైతులకు సరైన గిట్టుబాటు ధర లభించేది కాదన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో నూతన విధానం అమలు చేయడం వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ధాన్యం తూనికల యంత్రాలను ప్రతి 15రోజులకు ఒకసారి చెక్ చేయించుకోవాలన్నారు. మిల్లర్ల ద్వారా రైతులకు ఏమైనా సమస్యలు తలెత్తితే అధికారుల జోక్యం చేసుకుని పరిష్కరించాలన్నారు. ధాన్యం నిల్వ చేసుకోవడానికి అవసరమైన గోడౌన్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రైస్‌మిల్లుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా రైస్‌మిల్లర్లు వ్యవహరిస్తే ఆ రైస్‌మిల్లును సీజ్ చేయిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట భీమవరం ఆర్డీవో దాసిరాజు, తహసీల్దార్ సీహెచ్ పెద్దిరాజు, ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు, ఏవో షేక్ అబ్దుల్ రహీం, రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు సామంతపూడి శ్రీరామరాజు, మండల రైస్‌మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జడ్డు గాంధీబాబు, రైతులు, వీఆర్వోలు, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.



పాలకొల్లు మండలం దగ్గులూరులో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ పి. ప్రశాంతి



కాజలో వార్షిక కల్యాణోత్సవం

యలమంచిలి: కాజ తూర్పులోని గ్రూప్ టెంపుల్స్‌లో దేవేరుల వార్షిక కల్యాణోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉమా నరేంద్రస్వామికి సత్తినీడి చిట్టిబాబు, మాధవి దంపతులు రుక్మిణీ, సత్యభామ సమేత వేణు గోపాలస్వామికి బండి నరసింహారావు, సత్యవతి దంపతులు పీటలపై కూర్చుని కల్యాణం నిర్వహించారు. నరేంద్రస్వామి అర్చకులు చంద్రమౌళి సూర్యవరప్రసాద్ వేణు గోపాలస్వామి అర్చకులు యేడిద సత్యనారాయణలు దేవేరులకు ఉదయం విఘ్నేశ్వర పూజ, అంకురార్పణ, ధ్వజారోహణ చేసి రాత్రి కల్యాణం నిర్వహించారు. ఐదు రోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి ముత్యాల శ్రీనివాసరావు తెలిపారు.

'పది' పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

నరసాపురం రూరల్: పదవ తరగతి పరీక్షా ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈ పరీక్షల్లో నరసాపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. గురుకుల పాఠశాలలకు సంబంధించి మండలంలో లక్ష్మణేశ్వరం బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు 97.22 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. జిల్లాపరిషత్ పాఠశాలల్లో దర్బరేవు పాఠశాలకు 71.42శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

63 శాతం ఉత్తీర్ణత

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు పట్టణంలోని బీవీఆర్ఎం మునిసిపల్ బాలికోన్నత పాఠశాలలో 123 మంది విద్యార్థినులకు 63 శాతంతో 77 మంది ఉత్తీర్ణులయ్యారు. ఏవీఎస్ఎస్ఎం హైస్కూల్లో 90 మందిలో 41 మంది ఉత్తీర్ణత సాధించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీగౌతమి విద్యార్థులు

నరసాపురం: పట్టణంలోని శ్రీగౌతమి పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్టు కరస్పాండెంట్ చినిమిల్లి దుర్గాప్రసాద్ చెప్పారు. మొత్తం 84 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 65 మంది ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైనట్టు చెప్పారు. మొత్తం 21 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్టు చెప్పారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రతిభ

మొగల్తూరు: మండలంలోని 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన 596 మంది విద్యార్థులకు 316 మంది ఉత్తీర్ణులయ్యారు.

మండలవ్యాప్తంగా 51శాతం ఉత్తీర్ణత

పోడూరు: మండల వ్యాప్తంగా 51 శాతం మంది విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 494మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 251 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

68శాతం ఉత్తీర్ణత

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు మండల, పట్టణ పరిధిలో పదో తరగతి విద్యార్థులు 68శాతం ఉత్తీర్ణత సాధించారు. పాలకొల్లు మండలంలో 424 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 213 మంది ఉత్తీర్ణులయ్యారు. పాలకొల్లులో 551 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 240 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రైవేట్ స్కూల్లో 873 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 810 మంది ఉత్తీర్ణులయ్యారు.

పెనుగొండ మండలంలో..

పెనుగొండ: పదోవ తరగతి పరీక్షా ఫలితాల్లో పెనుగొండ మండల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని మండల విద్యాశాఖాధికారి డి శుభాకరరావు తెలిపారు. మండలంలో 881 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 540 మంది పాసయ్యారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చెరుకువాడ జెడ్పీ నుంచి 90 మంది హాజరుకాగా 25 మంది, వడలి జెడ్పీ స్కూల్ నుంచి 46 మంది హాజరు కాగా 15 మంది, సిద్ధాంతం నుంచి 112 మందిలో 39 మంది, ఇలపర్రు జెడ్పీ స్కూల్ నుంచి 71 మందికి 24 మంది, దేవ జెడ్పీ స్కూల్ నుంచి 65 మందికి 16మంది, బాలికోన్నత పాఠశాల నుంచి 36 మందికి 17 మంది, గురుకుల పాఠశాల నుంచి 77 మందికి 59 ఉత్తీర్ణులైనట్లు తెలిపారు.

ఆచంట విద్యార్థుల ప్రతిభ

పెనుగొండ: పదో తరగతి పరీక్షల్లో ఆచంట మండలంలో ప్రభుత్వ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మండలంలో 51 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, రెండు ప్రైవేటు పాఠశాలలకు 524 మంది పరీక్షలకు హాజరు కాగా, 267 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆచంటలో 133 మంది విద్యార్థులకు 59 మంది, ఆచంట వేమవరంలో 58 మందికి 37 మంది, పెనుమంచిలిలో 25 మందికి ఐదుగురు, కొడమంచిలిలో 87 మందికి 19మంది, కరుగోరుమిల్లిలో 16 మందికి 10 మంది, వల్లూరు ఎంపీపాలెంలో 90 మందికి 51 మంది, భీమలాపురంలో 49 మందికి 27 మంది, కోడేరులో 36 మందికి 13 మంది ఉత్తీర్ణులయ్యారు.

యలమంచిలి మండలంలో 42 శాతం

యలమంచిలి: మండలంలో 11 జిల్లా పరిషత్ హైస్కూళ్లు, రెండు ప్రైవేట్ స్కూళ్ల నుంచి 601 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 41.86 శాతంతో 279 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

నేడు అభివృద్ధి పనుల ప్రారంభం

నరసాపురం: ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ఆదివారం ఉదయం 9 గంటలకు రూ.27 కోట్లతో చేపట్టనున్న గోదావరి ఏటిగట్టు పటిష్ఠ పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు నరసాపురం మండలం చిట్టవరంలో రూ.21.90 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అనంతరం 3.30 గంటలకుఅ అదే గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీహాల్, రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులను ప్రారంభిస్తారని ఎమ్మెల్యే కార్యాలయం సిబ్బంది పేర్కొన్నారు.

వైభవంగా లక్ష్మీనారాయణ బ్రహ్మోత్సవాలు

పాలకొల్లు సెంట్రల్: శ్రీ చతుర్భుజ లక్ష్మీతాయారు సమేత శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం రాత్రి వైభవంగా ప్రారంభమయ్యాయి. చక్కా పురుషోత్తం, జూపూడి వెంకటరత్నం, చక్కా సుభాష్‌చంద్ర ఆర్య, ఏఎల్ కిషోర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కోడిపందేల స్థావరంపై దాడి

నరసాపురం రూరల్: మొగల్తూరు మండలంలోని వారతిప్పలో కోడిపందేలు నిర్వహిస్తున్నారనే సమాచారం అందడంతో శనివారం మొగల్తూరు పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో 9 కోడి పుంజులు, 8 మోటారు సైకిళ్లు, ఒక కారు, రూ.1000 నగదును స్వాధీనం చేసుకుని, ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్సై ఎం వీరబాబు తెలిపారు.

సీఎం వైఎస్ జగన్‌కు అన్నివర్గాల ప్రజల మద్దతు

పోడూరు: రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల మద్దతు సీఎం వైఎస్.జగన్‌కు ఉందని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా గన్నవరంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుతో కలిసి ఆయన నువ్వే మా నమ్మకం జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

గోదావరి గట్టుకు మరమ్మతులు చేపట్టాలి

పెనుగొండ: దొంగరావి పాలెం వద్ద జారుతున్న వశిష్టా గోదావరి గట్టు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. శనివారం గోదావరి గట్టును సీపీఎం నాయకులు పరిశీలిచారు.